క్లుప్తంగా

ఘనంగా గోదాదేవి కల్యాణం

ప్రశాంత్‌నగర్(సిద్దిపేట): ధనుర్మాసంలో భాగంగా స్థానిక ప్రసన్నాంజనేయస్వామి ఆలయంలో శ్రీగోదాదేవిరంగనాథుల కల్యాణాన్ని ఆలయ నిర్వాహకులు కనులపండువగా నిర్వహించారు. ఆదివారం ఉదయం నుంచే ఆలయంలో అర్చకులు ప్రత్యేక పూజలు చేపట్టి కల్యాణం నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు.

హరీశ్‌రావు పూజలు

కల్యాణ మహోత్సవంలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు పాల్గొన్నారు. కల్యాణంలో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. ఆ దేవుడి సేవతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని చెప్పారు.

పొట్లపల్లిలో..

హుస్నాబాద్‌రూరల్: మండలంలోని పొట్లపల్లి సీతారామచంద్రస్వామి ఆలయంలో శ్రీగోదాదేవి రంగనాయకుల కల్యాణం అంగరంగ వైభవంగా జరిపించారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామివారిని దర్శించుకున్నారు. మాజీ వైస్ ఎంపీపీ దేవసాని నిర్మలనర్సింహారెడ్డి, పొన్నాల అర్జున్‌రెడ్డి, దేవేందర్ రెడ్డి, ఎల్లారెడ్డి భరత్‌రెడ్డి, మార్క చంద్రయ్య, కానుగుల లక్ష్మీమోహన్‌పాల్గొన్నారు.

ఉచిత వైద్య సేవలు



శిబిరాన్ని ప్రారంభిస్తున్న చందు

హుస్నాబాద్‌రూరల్: మండలంలోని తోటపల్లిలో ఆదివారం బాలవికాస స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత వైద్య శిబిరాన్ని మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బంక చందు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాలవికాస సంస్థ తమ సేవలద్వారా మహిళలను ప్రోత్సహిస్తున్నారన్నారు. మహిళల ఆరోగ్య పరిరక్షణకు నెల నెలా అవగహన కార్యక్రమాలు నిర్వహించటం ఉచిత వైద్య శిబిరాలను ఏర్పాటుచేసి వైద్యం అందించడం అభినందనీయమని ప్రశంసించారు. కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు జ్యోతి, నిర్మల తదితరులు పాల్గొన్నారు.

జీవితాలు నాశనం చేసుకోవద్దు



పోటీలను ప్రారంభిస్తున్న సీఐ శ్రీనివాస్

అక్కన్నపేట(హుస్నాబాద్): తాత్కాలికమైన ఆనందాల కోసం యువత తమ విలువైన జీవితాలను నాశనం చేసుకోవద్దని, సన్మార్గంవైపు అడుగులు వేయాలని సీఐ శ్రీనివాస్ సూచించారు. మండలంలోని అంతకపేట్‌లో సంక్రాంతి సందర్భంగా నిర్వహించిన క్రీడాపోటీలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆటలాడటం వల్ల స్నేహ వాతావరణం పెంపొందుతుందన్నారు. కార్యక్రమంలో ఎస్‌ఐ విజయ్‌భాస్కర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జంగపల్లి ఐలయ్య, వ్యాయామ విద్య ఉపాధ్యా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటనరయ్య, మాజీ ఎంపీటీసీ కంది శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

దాడులు చేయడం సరికాదు

చేర్యాల(సిద్దిపేట): ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయని కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో ఇందిరమ్మపాలన పేరుతో రౌడీ పాలన కొనసాగిస్తోందని మాజీ ఎంపీపీ ఉల్లంపల్లి కరుణాకర్ అన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ నల్గొండ బీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయంపై దాడికి పాల్పడడం సిగ్గుమాలిన చర్య అన్నారు. అధికారంలోకి వచ్చి యేడాది గడిచినా ఒక్క హామీ కూడా పూర్తిస్థాయిలో నెరవేర్చకపోగా ప్రశ్నించిన ప్రతిపక్ష పార్టీపై దాడికిపాల్పడడం సరికాదన్నారు. ఆయన వెంట నాయకులు నాగేశ్వర్ రావు, మల్లేశం, బాల్‌నర్సయ్య, వెంకట్‌రెడ్డి, సతీశ్, యెల్లారెడ్డి, అంజయ్య, తిరుపతి, శ్రీనివాస్, సిద్దులు, మానస, రాజేశ్, కిరణ్ తదితరులున్నారు.

బాధితులకు సహాయం

తొగుట(దుబ్బాక): మండలంలోని చందాపూర్‌కు చెందిన నూనె మహేశ్‌ను గ్రామ యువకులు ఆదివారం పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. శనివారం మధ్యాహ్నం ఇంటికి నిప్పంటుకుని నిలువనీడలేక దయనీయ స్థితిలో ఉన్న అతడి కుటుంబానికి గ్రామ యువకులు రూ.21వేలు సహాయం అందజేసి మానవత్వం చాటుకున్నారు.

బీసీ కమిషన్ సభ్యురాలికి సన్మానం

చేర్యాల(సిద్దిపేట): రాష్ట్ర బీసీ కమిషన్ సభ్యురాలు రంగు బాలలక్ష్మిని ఆదివారం పట్టణానికి చెందిన వైద్యుడు డాక్టర్ తుంగ రఘునందన్ రాణా ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేర్యాల ప్రాంతానికి చెందిన ఆడపడుచు బాలలక్ష్మి రాష్ట్రస్థాయికి ఎదగడం హర్షణీయం అన్నారు. కార్యక్రమంలో నాయకులు అభిగౌడ్, అశోక్, జర్నలిస్ట్ నర్సిరెడ్డి, ఆసుపత్రి సిబ్బంది మహేశ్, నాగరాజు, భాను, రాకేశ్ పాల్గొన్నారు.

పల్లకిసేవ భాగ్యంలో జాప్యం

- ఎదురుచూస్తున్న భక్తజనం
- రెండేళ్ల క్రితమే అనుమతి
- ఆలయ వర్గాల నిర్లక్ష్యం



ఉత్సవాల సందర్భంగా పల్లకిసేవ నిర్వహిస్తున్న భక్తులు (ఫైల్)

కొమురవెల్లి(సిద్దిపేట): కొమురవెల్లి మల్లికార్జున స్వామి భక్తులు పల్లకిసేవ భాగ్యం కోసం ఎదురు చూస్తున్నారు. గతంలో కొనసాగిన ఉత్సవ మూర్తుల సేవను పునరుద్ధరించేందుకు ఆలయ వర్గాలు నిర్ణయం తీసుకోవడంతో భక్తులు సంతోషం వ్యక్తం చేశారు. దేవదాయశాఖ అనుమతి ఇవ్వడంతో త్వరలోనే ప్రారంభించనున్నట్లు రెండేళ్ల క్రితమే ప్రకటించారు.

అమలు చేసేదెప్పుడు?

వాస్తవానికి ఆలయాల్లో ప్రతిష్ఠించిన మూలవిరాట్టును కదిలించే అవకాశం ఉండదు. ఉత్సవ విగ్రహాల్లో దైవాంశాన్ని ప్రవేశపెట్టి పూజలు చేస్తూ ఉత్సవాలకు వినియోగిస్తారు. స్వామివారి పూజలకు సంబంధించిన ఆచారాలలో పల్లకిసేవ కూడా ఒక్కటి.

భక్తుల నమ్మకం..

పల్లకి సేవ ద్వారా దైవం సంతోషించడం, పరిపాలిత ప్రాంతం కూడా సుభిక్షంగా ఉండడంతో పాటు పల్లకీ మోసినవారికి సంపూర్ణ అనుగ్రహం కలుగుతుందని భక్తుల నమ్మకం. గతంలో స్వామి ఉత్సవ విగ్రహాలతో నిత్యం సాయత్రంవేళ ఆలయ మండపం నుంచి గంగిరేణిచెట్టు ప్రాంగణం మీదుగా రాతిగీరల వరకు పల్లకీసేవ నిర్వహించేవారు. అందకు టికెట్ ధర రూ.65 ఉండేది. సుమారు 26 సంవత్సరాల క్రితం ఈసేవను ఆలయంలో నిలిపేశారు. తదనంతరం ఎవరూ పట్టించుకోలేదు. ఇతర ఆలయాల్లో పండుగ వాతావరణంలో పల్లకీ సేవా కొనసాగుతుండడంతో మల్లన్నకు పల్లకిసేవను పునరుద్ధరించాలని భక్తులు ఆలయవర్గాలను కోరారు.



పల్లకిలో వస్తున్న స్వామివారు(ఫైల్)

వేచి చూడాల్సిందే..

ఈ విషయమై మాజీ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి మూడేళ్ల క్రితం సూచనలు చేయడంతో ఆలయవర్గాలు సమీక్షించి టికెట్‌ధర రూ.500 నిర్ణయిస్తూ దేవాదాయశాఖకు ప్రతిపాదనలు పంపించారు. దేవాదాయశాఖ కమిషనర్ అనుమతినివ్వడంతో 2023 ఏప్రిల్ నుంచి ప్రారంభించేందుకు చర్యలు తీసుకున్నారు. గతంతో గ్రామంలోని పద్మశాలీ కులస్తులు పల్లకిని మోసేవారు. అందుకు వారికి టికెట్ ధరలో కొంతభాగం ఆలయవర్గాలే చెల్లించేవి. ప్రస్తుతం టికెట్ తీసుకున్న భక్తులే నేరుగా పల్లకి మోసేందకు అనుమతినివ్వాలని భక్తులు కోరుతున్నారు. ఏదిఏమైనా ఆలయంలో పల్లకిసేవ ప్రారంభించాలని భక్తులు కోరుతున్నా ఆలయ అధికారులు ఎప్పుడు ప్రారంభిస్తారో వేచిచూడాల్సిందే.

> **చర్చించి నిర్ణయం తీసుకుంటాం..**
>
> 
>
> ఆలయ ఈఓగా ఇటీవలే బాధ్యతలు చేపట్టాను. పల్లకిసేవ ప్రారంభించేందకు ఆలయ వర్గాలతో చర్చించి నిర్ణయం తీసుకుంటాం.
>
> – రామాంజనేయులు, ఆలయ ఈఓ

అ‘పూర్వ’ సమ్మేళనం



మద్దూరు పాఠశాలలో కలుసుకున్న పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు

మద్దూరు(హుస్నాబాద్)/కొండపాక(గజ్వేల్): మద్దూరు, కొండపాక మండలాల్లో పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనాలు నిర్వహించారు. మద్దూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోను, అలాగే కొండపాక మండలంలోని దుద్దెడ హైస్కూల్లోను 2010–11బ్యాచ్ టెన్త్ విద్యార్థులు ఆదివారం సందడి చేశారు. చిన్నాటి సంగతులను గుర్తు చేసుకొని, తమకు విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను సన్మానించారు. కొండపాకలో ఎంఈఓ(అప్పటి ఉపాధ్యాయుడు) శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడారు.



దుద్దెడ హైస్కూల్‌లో జరిగిన ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

క్రీడలతోనే ఉజ్వల భవిష్యత్

డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి

మద్దూరు(హుస్నాబాద్): యువతకు క్రీడలతోనే ఉజ్వల భవిష్యత్ ఉంటుందని జనగామ డీసీసీ అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి అన్నారు. ఆదివారం దూల్మిట్ట స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రీడాపోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత చదవుతో పాటు క్రీడల్లో రాణించాలన్నారు. ఓటమి చెందిన వారు నిరాశ చెందకుండా ప్రతిభను మరింత మెరుగుపర్చుకొనేందుకు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో పీసీసీ రాష్ట్ర కార్యదర్శి, మాజీ జెడ్పీటీసీ కొండల్‌రెడ్డి, జనగామ జిల్లా మార్కెట్ కమిటీ చైర్మన్ శివరాజ్‌యాదవ్, చేర్యాల మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కామిడి జీవన్‌రెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు కమాలకర్ యాదవ్, కాంగ్రెస్ నాయకులు మల్లేశం, సాయిలు, శ్రీనివాస్, శ్రీనివాస్, శ్రీధర్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు వేణుగోపాల్‌రెడ్డి, వెంకట్‌గౌడ్, సుమన్, దూల్మిట్ట స్పోర్ట్స్ సభ్యులు అనిల్, మధు తదితరులు పాల్గొన్నారు.



క్రీడాకారులతో కరచాలనం చేస్తున్న కొమ్మూరి

చెక్కు అందజేత

చేర్యాల(సిద్దిపేట): రెండో వార్డుకు చెందిన తీగుళ్ళ మల్లవ్వకు సీఎం సహాయనిధి నుంచి మంజూరైన రూ.60వేల చెక్కును కొమ్మూరి అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు దాసరి శ్రీకాంత్, మండల అధ్యక్షుడు కొమ్ము రవి, కౌన్సిలర్ లింగం, నాయకులు ఆగంరెడ్డి, సంతోష్‌రెడ్డి, భానుగౌడ్, రాకేశ్‌కృష్ణ, బాలరాజు, అశోక్, రవి తదితరులు పాల్గొన్నారు.

యువతకు స్ఫూర్తిప్రధాత స్వామివివేకానంద

దుబ్బాక/మద్దూరు(హుస్నాబాద్)/చేర్యాల(సిద్దిపేట)/సిద్దిపేటఅర్బన్/తొగుట(దుబ్బాక)/బెజ్జంకి(సిద్దిపేట)/నంగునూరు(సిద్దిపేట)/మిరుదొడ్డి(దుబ్బాక): స్వామి వివేకానంద 162వ జయంతిని జిల్లా వ్యాప్తంగా ఆదివారం ఘనంగా నిర్వహించారు. బీజేపీ నాయకులతో పాటు వివిధ పార్టీల నేతలు నివాళులర్పించారు. దుబ్బాకలో జరిగిన కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకుడు అంబటి బాలేష్‌గౌడ్ మాట్లాడుతూ స్వామివివేకానంద యువతకు స్ఫూర్తిప్రధాత అన్నారు. కార్యక్రమంలో ఎస్ఎన్ చారి, సుభాష్‌రెడ్డి, భాస్కర్, వంశీ తదితరులు పాల్గొన్నారు. మద్దూరు మండలంలో లద్నూరులో పీఏసీఎస్ వైస్ చైర్మన్ ఇర్రి రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు. చేర్యాలలో సీఐ ఎల్.శ్రీను, ప్రముఖులు రామచంద్రమూర్తి, అనూషగణేష్, అంగన్‌వాడీ టీచర్ కృష్ణవేణి పాల్గొన్నారు. సిద్దిపేట అర్బన్ మండలం ఎన్సాన్‌పల్లిలో సామాజికవేత్త బాల్‌రాజ్ కృష్ణమూర్తి, వివేకానంద యూత్ సభ్యులు పాల్గొన్నారు. తొగుట మండలంలోని గోవర్ధనగిరి మదిర చిన్న ముత్యంపేట(పట్టలవాడ)లో సామాజిక సమరసత వేదిక అఖిల భారతీయ కన్వీనర్ శ్యామ్ ప్రసాద్, రాష్ట్ర అధ్యక్షుడు నరేష్ బాబు, జిల్లా కన్వీనర్ మలే రమేష్, కార్యదర్శి సంతోష్, మండల కన్వీనర్ యాదగిరి పాల్గొన్నారు. బెజ్జంకిలో ఎంఎల్‌సీ అభ్యర్థి ఆల్ఫోర్స్ నరేందర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ తన్నీరు శరత్‌రావు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఒగ్గు దామోదర్ తదితరులు పాల్గొన్నారు. నంగునూరులో బీజేపీ నాయకులు వెంకట్రామిరెడ్డి, రజినీకర్‌రెడ్డి, తిరుపతిరెడ్డి, నరేశ్, పవన్‌కుమార్, శివ, నవీన్ తదితరులు పాల్గొన్నారు. మిరుదొడ్డిలో బీఆర్ఎస్, బీజేపీ నాయకులు కుమార్, దేవరాజు, శ్రీనివాస్, జ్ఞానేశ్వర్, ఎల్లం, చంద్రకుమార్, రాజు, సదానందరెడ్డి, సాయి, రామాచారి, గోపి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ప్రియాంక గాంధీ జన్మదిన వేడుకలు

ప్రశాంత్‌నగర్(సిద్దిపేట)/చేర్యాల(సిద్దిపేట)/సిద్దిపేటకమాన్/అక్కన్నపేట(హుస్నాబాద్)/నంగునూరు(సిద్దిపేట)/బెజ్జంకి(సిద్దిపేట): భారత జాతీయ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి, వయనాడ్ ఎంపీ ప్రియాంక గాంధీ జన్మదిన వేడుకలను ఆదివారం జిల్లావ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. ఆ పార్టీ నేతలు కేక్ కట్‌చేసి సంబురాలు చేసుకున్నారు. చేర్యాలలో మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి, పట్టణ, మండల నాయకులు పాల్గొన్నారు. జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గోపీకృష్ణ, డీసీసీ మహిళా అధ్యక్షురాలు ముద్దం లక్ష్మీరెడ్డి, రాష్ట్ర మైనార్టీ సెల్ కార్యదర్శి కలీమొద్దీన్, డీసీసీ ఉపాధ్యక్షుడు మందపాండు, అధికార ప్రతినిధి బుచ్చిరెడ్డి, అంజిరెడ్డి, మల్లారెడి, సదాశివ రెడ్డి, జనార్దన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. సిద్దిపేటలో జిల్లా ప్రధాన కార్యదర్శి మార్క సతీశ్‌కుమార్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో సోషల్ మీడియా చైర్మన్ స్రవంతి, స్నేహ, అలేఖ్య, లాస్య, రిషిక, ప్రేమలత తదితరులు పాల్గొన్నారు. అక్కన్నపేట అంబేడ్కర్ చౌరస్తాలో పార్టీ మండల అధ్యక్షుడు జంగపల్లి ఐలయ్య ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. నంగునూరులో యువజన నేత సాదుల పవన్‌కుమార్, ఎండీ ఇమ్రాన్, అశోక్, నగేశ్, శ్రీధర్, నవీన్ తదితరులు పాల్గొన్నారు. బెజ్జంకిలో మండల అధ్యక్షుడు రత్నాకర్‌రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి రాజశేఖర్‌రెడ్డి, వైస్ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, జెల్ల ప్రభాకర్, సందీప్, శరత్, శ్రీనివాస్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నాచగిరిలో భక్తుల సందడి



స్వామిని దర్శించుకుంటున్న భక్తులు

వర్గల్(గజ్వేల్): నాచగిరి శ్రీలక్ష్మీనృసింహ క్షేత్రంలో ఆదివారం భక్తుల సందడి నెలకొంది. సెలవు కావడంతో వివిధ ప్రాంతాల నుంచి భక్తులు తరలివచ్చారు. పుణ్యస్నానాలాచరించి స్వామివారిని దర్శించుకుని, తీర్థప్రసాదాలు స్వీకరించారు.

రోడ్డు నిబంధనలు పాటించాలి

– పోలీసు అధికారులు

అక్కన్నపేట(హుస్నాబాద్)/కొమురవెల్లి(సిద్దిపేట)/వర్గల్(గజ్వేల్)/హుస్నాబాద్‌రూరల్/జగదేవ్‌పూర్(గజ్వేల్): జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో భాగంగా ఆదివారం పలు మండలాల్లో పోలీసు అధికారులు వాహనదారులకు అవగాహన కల్పించారు. రోడ్డు నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని, మద్యం తాగి వాహనాలు నడపవద్దని సూచించారు. అక్కన్నపేట మండలం అంతకపేటలో జరిగిన అవగాహన కార్యక్రమంలో హుస్నాబాద్ సీఐ శ్రీనివాస్, ఎస్ఐ విజయ్ భాస్కర్, సిబ్బంది పాల్గొన్నారు. కొమురవెల్లి మల్లన్న ఆలయ పరిసరాలలో ఎస్ఐ రాజు, వర్గల్ మండలం గౌరారం బస్టాండ్ వద్ద ఎస్ఐ కరుణాకర్‌రెడ్డి మాట్లాడారు. హుస్నాబాద్‌లో ఏఎస్ఐ మల్లేశం వాహనదారులకు అవగహన కల్పించారు. అలాగే జగదేవ్‌పూర్‌లో ఎస్ఐ చంద్రమోహన్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆయా కార్యక్రమాలలో ఆటో డ్రైవర్లు, వాహనదారులు పాల్గొన్నారు.

దయనీయమైన స్థితిలో చేనేత కుటుంబాలు

రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ వెంకటయ్య

దుబ్బాక: చేనేత కార్మికుల కుటుంబాలు దయనీయమైన పరిస్థితుల్లో అల్లాడుతున్నాయని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య అన్నారు. ఇటీవల నీలకంఠ సంఘం ఎన్నికల్లో గెలుపొందిన నూతన కమిటీని ఆదివారం ఆయన సన్మానించారు. ఈ సందర్భంగా దుబ్బాకలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. చేనేత పరిశ్రమపై ఆధారపడ్డ కుటుంబాలు ఆర్థికంగా చితికిపోయి ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. చేనేతపైనే ఆధారపడ్డ నీలకంఠ సమాజం అభివృద్ధికి శాయశక్తుల కృషిచేస్తానని చెప్పారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గం బోడ శ్రీహరి, కాల్వ శ్రీనివాస్, బ్రహ్మేందర్, దుబ్బరాజం, రాజేశ్వర్‌ను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు శ్రీనివాస్, సంగం ప్రభాకర్ తదితరులు ఉన్నారు.



దుబ్బాక: నూతన కమిటీని సన్మానిస్తున్న వెంకటయ్య

పట్టభద్రుల సంక్షేమానికి కృషిచేస్తా

ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్‌రెడ్డి



మాట్లాడుతున్న నరేందర్‌రెడ్డి

బెజ్జంకి(సిద్దిపేట): పట్టభద్రులు సంక్షేమానికి కృషిచేస్తానని కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్, మెదక్ ఉమ్మడి జిల్లా పట్టభద్రులు ఎమ్మెల్సీ అభ్యర్థి, ఆల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత ఉట్కూరి నరేందర్‌రెడ్డి చెప్పారు. స్థానిక ఓ ఫంక్షన్ హాల్‌లో బెజ్జంకి, గన్నేరువరం మండలాల పట్టభద్రులతో ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. స్వామివివేకానంద, అంబేడ్కర్ విగ్రహాలకు పూలమాలలువేసి సమావేశానికి భారీ బైక్ ర్యాలీతో తరలివెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టభద్రులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాల కోసం తన వాణిని శాసనమండలిలో వినిపించే అవకాశమివ్వాలని కోరారు. ప్రజల మనోభావాల మేరకు బెజ్జంకి మండలాన్ని కరీంనగర్ జిల్లాలో కలిపేలా చూస్తామనని హామీ ఇచ్చారు. పాలిటెక్నిక్, డిగ్రీ కళాశాలలను బెజ్జంకిలో ఏర్పాటు చేసేలా చూస్తామని హామీ ఇచ్చారు. యువతకు జాబ్ క్యాలెండర్ ఏర్పాటు చేయడంతోపాటు ఫీజు రీయింబర్స్‌మెంట్ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లానని చెప్పారు. కార్యక్రమంలో హరిబాబు, బాలయ్య, రవీందర్, మహేందర్, రూపేశ్, మధు, సంతోష్, రజనీకాంత్, పట్టభద్రులు పాల్గొన్నారు.

వేణుగోపాలుడి ఆలయం.. ఉత్సవాలకు సిద్ధం

- నేడు గోదారంగనాయకస్వామి కల్యాణం
- భోగి పండుగకు ఆనవాయితీగా వేడుకలు
- ఏర్పాట్లు పూర్తిచేసిన నిర్వాహకులు

దుబ్బాక: మాండవ్య నదీతీరాన హరిహర క్షేత్రంగా విరాజిల్లుతున్న కూడవెల్లి రామలింగేశ్వరస్వామి ఆలయం సంక్రాంతి ఉత్సవాలకు సిద్ధమైంది. ప్రతియేటా ముక్కోటి ఏకాదశి సందర్భంగా ఉత్తర ద్వార దర్శనం, భోగి పండుగ రోజున వేణుగోపాల స్వామి ఆలయంలో గోదారంగనాయస్వామి కల్యాణం, సత్యనారాయణస్వామి వ్రతాలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. అందులో భాగంగా సోమవారం కల్యాణం నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్టు అర్చకుడు శేషాభట్టార్ శ్రీనివాసాచార్య ఆదివారం తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి స్వామివారిని దర్శించుకొని తమ మొక్కులు తీర్చుకోవాలని కోరారు.



ఆలయంలో కొలువైన వేణుగోపాలస్వామి

మా గ్రామంపై చిన్నచూపు ఎందుకు?



ప్లకార్డులతో రోడ్డుపై ధర్నా చేస్తున్న గ్రామస్తులు

- కాలువలు, రోడ్ల నిర్మాణం కోసం డిమాండ్
- పార్టీలకు అతీతంగా ధర్నా

మద్దూరు(హుస్నాబాద్): తమ గ్రామంపై ప్రభుత్వం చిన్న చూపు చూస్తోందని, సమస్యల పరిష్కారం కోసం గ్రామస్తులంతా ఏకమై రోడ్డుపై బైఠాయించి ధర్నా చేశారు. దీంతో రెండు గంటల పాటు రాకపోకలు నిలిచిపోయాయి. మండలంలోని వంగపల్లికి లద్నూరు రిజర్వాయర్ నుంచి నీటి కాలువ, బీటీ రోడ్ల నిర్మాణం కోసం గ్రామస్తులు ఆదివారం ఆందోళనకు దిగారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వర్షాకాలంలో మట్టిరోడ్లపై ప్రయాణం చేయలేక అవస్థలు పడుతున్నామన్నారు. వంగపల్లి–వల్లంపట్ల, వంగపల్లి–అమ్మాపూర్, వంగపల్లి –ఉప్పరోనిగడ్డల మధ్య బీటీ రోడ్డు నిర్మించి వంగపల్లి –రేబర్తి గ్రామాల మధ్యలోని కల్వర్టు వద్ద బ్రిడ్జి నిర్మించాలని డిమాండ్ చేశారు. అదే విధంగా లద్నూరు రిజ్వరాయర్ నుంచి వంగపల్లి వరకు కాల్వల నిర్మాణాన్ని చేపడితే రైతులకు మేలు జరుగుతుందన్నారు. సమస్యలు పరిష్కరించే వరకు పోరాటం ఆగదని హెచ్చరించారు. గ్రామస్తులు కమలకర్‌రెడ్డి, లక్ష్మీనర్సింహారెడ్డి, జలపతిరెడ్డి, రామాంజనేయులు, రాజిరెడ్డి, సారయ్య, సుధాకర్, కిరణ్‌కుమార్, బుచ్చిరెడ్డి, కనకయ్య, అబ్బయ్య, కనకాచారి, రాజు తదితరులు పాల్గొన్నారు.

సంస్కృతి, సంప్రదాయాలను కాపాడాలి



ముగ్గులను పరిశీలిస్తున్న హరీశ్‌రావు

ఎమ్మెల్యే హరీశ్‌రావు

సిద్దిపేటజోన్: పుట్టిన ఊరు, సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకోవడం చాలా ముఖ్యమని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. ఆదివారం సంక్రాంతి పండుగ సందర్భంగా పట్టణంలోని పలు వార్డుల్లో నిర్వహించిన ముగ్గుల పోటీలను ఆయన పరిశీలించారు. విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ మంజుల, పార్టీ పట్టణ అధ్యక్షుడు సంపత్ రెడ్డి, కౌన్సిలర్లు కవిత, సుందర్, మాజీ చైర్మన్ రాజనర్స్, సాయిరాం, భుపేశ్ పాల్గొన్నారు.

ముగ్గుల పోటీలకు అనూహ్య స్పందన

సిద్దిపేటరూరల్/బెజ్జంకి(సిద్దిపేట)/జగదేవ్‌పూర్(గజ్వేల్): పలు మండలాల్లో ఆదివారం నిర్వహించిన ముగ్గుల పోటీలకు మహిళలు, యువతుల నుంచి అనూహ్య స్పందన లభించింది. సిద్దిపేట మండల పరిధిలోని రాఘవాపూర్‌లో గణగోని రేణుకఅశోక్ గౌడ్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. మొదటి బహుమతిగా రూ.5వేలు, రెండో బహుమతి రూ.4వేలు, మూడో బహుమతి రూ.3వేల చొప్పున అందించారు. అలాగే బెజ్జంకి మండల అధ్యక్షుడు కొలిపాక రాజు ఆధ్వర్యంలో మండలంలోని దాచారంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. ప్రతిభ కనబరిచిన రాజశ్రీ, అక్షిత, హారికకు ప్రత్యేక బహుమతులతో పాటు పాల్గొన్న మహిళలకు కన్సోలేషన్ బహుమతులు అందజేశారు. కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి కరివేద మహిపాల్ రెడ్డి, అజయ్‌వర్మ, సుజారెడ్డి, సంపత్, రాజు తదితరులు పాల్గొన్నారు. జగదేవ్‌పూర్ మండలం తిగుల్ గ్రామంలో కేబీ ఫౌండేషన్ చైర్మన్ భూమయ్య ఆధ్వర్యంలోను, అలాగే జగదేవ్‌పూర్‌లో జైభీమ్ యూత్ ఆధ్వర్యంలోను మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ప్రతిభ చాటిన మహిళలకు బహుమతులు అందించారు. కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.